ChimataMusic.com
Patha Patala Parnasala

# వందనాలు.. వందనాలు.. వలపుల హరిచందనాలు

చిత్రం: జేగంటలు (1981)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత:

---

పల్లవి:

ఊ.. హో.. ఓ హో ఆ అ ఆ

వందనాలు.. వందనాలు.. వలపుల హరిచందనాలు

వెన్నెలలో వేచి వేచి వెచ్చనైన నా స్వామికి వందనాలు

ఊ..ఉఊ.. వందనాలు.. వందనాలు.. వలపుల హరిచందనాలు

కన్నులలో నీరు నించి చల్లనైన నా దేవికి వందనాలు

ChimataMusic.com
Patha Patala Parnasala

ఊ..ఊ.. వందనాలు.. వందనాలు.. వలపుల హరిచందనాలు

చరణం 1:

ఈ కన్నె కోపాలు.. వెన్నెల్లో దీపాలు

ఆ ముద్దు మురిపాలు.. ఏ పొద్దు సగపాలు

ఈ కంటి నీలాలు.. ఆ కంట పొంగితే

సురగంగ తీరాల సరిగంగ తానాలు

ఈ చుక్క రాకతో నవరాత్రి నవ్వనీ

ఈ ఒక్క రాతిరీ తొలిరాతిరవ్వనీ

కళలన్నీ కలయికలై..

కలుసుకునే కౌగిలిలో

వందనాలు..

ఉఊ.. వందనాలు వందనాలు.. వలపుల హరిచందనాలు

వెన్నెలలో వేచి వేచి వెచ్చనైన నా స్వామికి వందనాలు

వందనాలు.. వందనాలు.. వలపుల హరిచందనాలు

<u>చరణం 2:</u>

సంపెంగ పూలలో నా బెంగ దాచాను

సన్నజాజి నీడలో ఈ నోము నోచాను

ఏకాంతసేవకే ఇన్నాళ్ళు వేచాను

ఏకాంతవేళలో నీ చెంత చేరాను

నీ ప్రేమ కౌగిలి.. రామయ్య కోవెల

ఈ లేత వెన్నెలే.. జాబిల్లి దీవెన

ChimataMusic.com
Patha Patala Parnasala

మనసులనే మనువాడే.

వలపులనే వయసులలో

వందనాలు..

ఉఊ.. వందనాలు.. వందనాలు.. వలపుల హరిచందనాలు

కన్నులలో నీరు నించి చల్లనైన నా దేవికి వందనాలు

వందనాలు.. వందనాలు.. వలపుల హరిచందనాలు

ఊ.. ఉఉఊ.. ఊహూ.. ఊ.. ఉఉఊ.. ఊహూ..